బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారెంటీ

- ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం దారుణం
- వెంటనే ఉపసంహరించుకోవాలి
- పోరుబాటలో వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్

కావలి: బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ కాదని, బాబు ష్యూరిటీ..బాదుడు గ్యారెంటీలా చంద్రబాబు పాలన మారిందని వైఎస్సార్‌సీపీ ఎస్సీ ఎల్ జిల్లా అధ్యక్షుడు పందిటి కామరాజు, పట్టణ మాజీ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి విమర్శించారు. ప్రజలపై కరెంట్ బిల్లుల భారం మోపిన కూటమి ప్రభుత్వ తీరుపై వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కావలిలో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పోరుబాటలో పాల్గొన్నారు. తొలుత ట్రంక్‌రోడ్డులో ని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడ ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీగా విద్యుత్ శాఖ ఈఈ కార్యాలయానికి చేరుకున్నారు. విద్యుత్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం టెక్నికల్ అండ్ కమర్షియల్ ఏఈ పేర్నేటి వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామరాజు, కేతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీల పేరుతో చంద్రబాబు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీల ఊసే ఎత్తకుండా ప్రజలను మోసం చేశారన్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా పెంచి ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. ఆరు నెలలు తిరగక ముందే రాష్ట్ర ప్రజలపై రూ.15,485 కోట్ల అదనపు భారం మోపేందుకు సిద్ధమయ్యారన్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సంపద సృష్టిస్తా అని చంద్రబాబు చెప్పారని, ప్రజలను


కావలి: విద్యుత్ శాఖ ఈఈ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

బాదడం, అప్పులు చేయడమేనా సంపద సృష్టి అని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని గాలికి వదిలేసి యువత, మహిళ, విద్యార్థులు..ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, పర్రి గోవర్ధన్, పులి చక్రపాణి, మండలి కృష్ణారావు, షేక్ షాహూల్, గుడ్లూరు మాల్యాద్రి, వేగూరి చిన్న పుల్లయ్య, దామిశెట్టి సుధీర్ నాయుడు, డేగా రామయ్య, గుర్రం వెంకటేశ్వర్లు (జీవీ),పెనుమల్లి అశోక్, కొమారి రాజు,పేరం వెంకటేశ్వర్లు, అరగల శ్రీనివాసులు, నందనవనం సీతామహాలక్ష్మి, షేక్ నాయబ్ రసూల్, అక్కిలిగుంట మాల్యాద్రి, పరుసు మాల్యాద్రి, ఆత్మకూరు రాజేష్, నాగేశ్వరమ్మ, వేమూరి సత్య, పామంజి రాజయ్య, గంగనగారి యాదగిరి, రవిరెడ్డి, మైనంపాటి జగదీష్, కూనం కృష్ణారెడ్డి, షేక్ పార్దు, ఆత్మకూరు కలగయ్య, వింతా


ఏఈకు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రభాకర్‌రెడ్డి, మారుపూడి మాలకొండయ్య, నంబూరు వెంకటేశ్వర్లురెడ్డి, కలికి శ్రీనివాసులురెడ్డి, ముక్కు సురేష్, వీఎంఎస్ఆర్ మాలి, కలవకూరు శ్రీనివాసులు, దయాకర్‌రెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, రేమాల గోవింద్‌రెడ్డి, గిరిబాబు, వాసిపల్లి సుబ్బారెడ్డి, శీను బాబు, లక్ష్మణ్, బాలాజీరెడ్డి, జానీ, రజనీకాంత్, సుబ్బారెడ్డి, వాయిల తిరుపతి, చిరంజీవిరెడ్డి, జలదంకి కొండయ్య, నూరుద్దీన్, షేక్ వాలీ, మేకా విజయ్, పేరం నాగరాజు, అస్లాం,జె.వెంకటేశ్వర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలపై భారం మోపడమే సంపద సృష్టా?

- మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్సార్‌సీపీ శ్రేణుల పోరుబాట
- పట్టణంలో భారీ ప్రదర్శన

ఆత్మకూరు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలపై విద్యుత్, పన్నుల రూపంలో భారం మోపడమే చంద్రబాబు విజన్‌లో సంపద సృష్టా అని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలపై కరెంట్ బిల్లుల భారం మోపిన కూటమి ప్రభుత్వ తీరుపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఆత్మకూరులో మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పోరుబాట కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టాయి. తొలుత పట్టణంలోని ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణించడంతో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం బస్టాండ్ వద్ద నుంచి మెయిన్ బజార్, సోమశిలరోడ్డు సెంటర్, ఎల్ఆర్ పల్లి మీదుగా విద్యుత్ శాఖ డీఈఈ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. డీఈఈ కార్యాలయం ఎదుట కొద్దిసేపు నిరసన ప్రదర్శన చేపట్టి టెక్నికల్ ఏఈకి వినతిపత్రం అందజేశారు. అనంతరం మేకపాటి విక్రమ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలను పెంచబోమని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవక ముందే రూ.15వేల కోట్ల అదనపు భారం మోపేందుకు సిద్ధమవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ పథకాల అమలుకు 1.30 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది కదా అని చంద్రబాబును మీడియా ప్రశ్నిస్తే తనకు సంపద సృష్టించడం తెలుసనని చెప్పారని గుర్తుచేశారు. ప్రజలపై భారం మోపి దండుకోవడం సంపద సృష్టా అని విక్రమ్‌రెడ్డి ప్రశ్నించారు. గడిచిన ఆరు నెలల్లో ఇసుక ఫ్రీ అని పలు రకాల డ్రామాలు


ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

వేసి ప్రస్తుతం ఎమ్మెల్యేలు, వారి అనుచరులకే ఇసుక దోపిడీకి అవకాశం ఇచ్చారన్నారు. అమరావతి నిర్మాణం కోసం రూ.50వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు, తమ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు ప్రజలపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు. అమరావతిలోనే వేల కోట్లు పెట్టుబడి పెడితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ హామీలను నమ్మి ప్రజలు ఓట్లేస్తే, వాటిని అమలు చేయకుండా ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. గడిచిన ఆరు నెలల వ్యవధిలో చంద్రబాబు ప్రభుత్వం రూ.72వేల కోట్ల అప్పులు చేసిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి పుష్పా సినిమా కలెక్షన్ల కంటే తనకు కలెక్షన్లు తగ్గాయని అనుచరులపై కోపగించుకుంటున్నారని తెలిసిందన్నారు. చేజర్ల మండలం మడపల్లిలో 300 ఎకరాల కొనుగోలుకు సన్నాహాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, పార్టీ బూత్ కమిటీల జిల్లా అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటే


టెక్నికల్ ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న విక్రమ్‌రెడ్డి

శ్వర్లు, జెడ్పీటీసీలు పీ ప్రసన్నలక్ష్మి, పీర్ల పార్థసారథి, పీ రాజేశ్వరమ్మ, కమతం శోభ, చేజర్ల, ఏఎస్‌పేట, అనంతసాగరం ఎంపీపీలు టీ విజయ భాస్కర్‌రెడ్డి, బోయిళ్ల పద్మజారెడ్డి, పెయ్యల సంపూర్ణమ్మ, మహిళా నాయకులు లక్ష్మీదేవి, పీ కృష్ణవేణి, పార్టీ నాయకులు కే రఘునాథరెడ్డి, జీ శ్రీనివాసులు నాయుడు, బొర్రా సుబ్బిరెడ్డి, బత్రెడ్డి జనార్దన్‌రెడ్డి, పీ రమేష్‌రెడ్డి, మహమ్మద్ రఫీ, కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు, పట్టణ, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైభవంగా గంధ మహోత్సవం

అల్లూరు: స్థానిక మసీద్ సెంటర్‌లోని నాగూర్ ఖాదర్‌వలి దర్గా చెట్టు వద్ద గంధ మహోత్సవాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. గంధాన్ని ఊరేగింపుగా చెట్టు వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు షేక్ మసూద్, షన్నా, సాబీర్, షబ్బీర్, సంధాని, సుల్తాన్, అబ్దుల్లా, అబ్బాస్ పాల్గొన్నారు.

40 మందికి వైద్య పరీక్షలు

వరికుంటపాడు: మండలంలోని తూర్పుకొండారెడ్డిపల్లెలో 104 వాహన సేవలను శుక్రవారం అందజేశారు. వైద్యాధికారిణి ఆయేషా 40 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

చేజర్ల: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి శశిధర్ వ్యాపారులను హెచ్చరించారు. మండలంలోని ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్‌లను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేసి స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ సిబ్బందిని పెట్టి పాస్‌పుస్తకాల ఆధారంగా పొలం ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని బస్తాల యూరియాను అందజేస్తున్నామన్నారు. యూరియాను ఇతర ఎరువులు, పురుగు మందులతో కలిపి విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఉదయగిరి: స్థానిక స్త్రీశక్తి భవనంలో ఎంపీపీ మూలే పద్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అప్పాజీ శుక్రవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

బిల్లుపాడుకు హద్దుల ఏర్పాటు

చేజర్ల: బిల్లుపాడు గ్రామానికి సరిహద్దులను రెవెన్యూ అధికారులు శుక్రవారం ఏర్పాటు చేశారు. రీసర్వేలో భాగంగా గ్రామానికి హద్దులను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ మురళి తెలిపారు. సర్వేయర్ రాధాకృష్ణ, వీఆర్వో ప్రసాద్, సర్పంచ్ పెంచలనాయుడు పాల్గొన్నారు.

సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి

ఉదయగిరి: రేషన్ సరుకులను సకాలంలో పంపిణీ చేయాలని తహసీల్దార్ సుభద్ర డీలర్లను ఆదేశించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో శుక్రవారం ఆమె సమీక్ష నిర్వహించారు. పండగలను దృష్టిలో ఉంచుకుని సమయపాలన పాటించి కార్డుదారులకు సరుకులు అందించాలన్నారు. డీటీ షాజియా, ఆర్ఐ సురేంద్ర పాల్గొన్నారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా విజయభాస్కర్‌రెడ్డి

చేజర్ల: బీజేపీ మండలాధ్యక్షుడిగా జీ విజయభాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు. చేజర్లలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన్ని రెండోసారి మండలాధ్యక్షుడిగా పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నాయకులు కృష్ణయ్య, బాలయ్య, ప్రేమ్ చంద్, రామానాయుడు పాల్గొన్నారు.

ఐఎంఏ కావలి శాఖకు జాతీయ పురస్కారం

కావలి: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి శాఖకు జాతీయస్థాయి పురస్కారం లభించించింది. గత జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఐఎంఏ కావలి శాఖ ఆధ్వర్యంలో వైద్యులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 1,274 యూనిట్ల రక్తాన్ని సేకరించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పురస్కారాన్ని ప్రకటించింది. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జాతీయ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అశోకన్, సెక్రటరీలు డాక్టర్ అనిల్‌కుమార్, జే నాయక్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు. ఐఎంఏ కావలి శాఖ అధ్యక్షుడు డాక్టర్


అవార్డును అందుకుంటున్న కావలి వైద్యులు

కామంచి సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ వీ గోపి, ట్రెజరర్ డాక్టర్ పామూరు శివప్రసాద్ అవార్డును అందుకున్నారు.అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ కావలి వైద్యులు ఐకమత్యం, సేవా భావంతోనే అవార్డు లభించిందని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

సోమశిల: అనంతసాగరం మండలం బొమ్మవరం గ్రామంలోని సర్వేనంబర్ 2లోని ప్రభుత్వం భూమిని శుక్రవారం చిలకలమర్రికి చెందిన దొమ్మరాజు సుబ్బరాయుడు అనే వ్యక్తి ఆక్రమించి దున్నేందుకు యత్నించగా స్థానికులు అభ్యంతరం తెలిపారు. వివరాలు.. ఓ మాజీ సైనిక ఉద్యోగికి ప్రభుత్వం బొమ్మవరంతో పాటు కలువాయి మండలం రాజుపాళెంలో భూమిని కేటాయించింది. అయితే ఆయన రాజుపాళెంలోని భూమిని తీసుకుని బొమ్మవరంలోని భూమిని స్వచ్ఛందంగా వదిలేశారు. ఆ తరువాత దాన్ని ప్రభుత్వ భూమిగా మార్చడం జరిగింది. ఈ భూమిని మాజీ సైనికోద్యోగి వద్ద కొనుగోలు చేసినట్లుగా చెబుతూ చిలకలమర్రి గ్రామానికి చెందిన దొమ్మరాజు సుబ్బరాయుడు దున్నేందుకు యత్నించగా స్థానికులు అభ్యం



తరం తెలిపారు. గతంలో ఈ భూమిని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసేందుకు అసైన్‌మెంట్ కమిటీకి అధికారులు సిఫార్సు చేసి ఉన్నారు. అధికారం అండతో ప్రభుత్వ భూమిని ఆక్రమించి దున్నేందుకు యత్నించడంపై అధికార పార్టీ నాయకులే అభ్యంతరం తెలుపుతున్నారు. మండల రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి



ఆత్మకూరురూరల్: రైతులు వరి సాగులో మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మకూరు ఏడీఏ దేవసేనమ్మ పేర్కొన్నారు. మండలంలోని మహిమలూరులోని రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ వరి సాగులో అధిక దిగుబడి సాధించేందుకు అనుసరించాల్సిన చర్యలను వివరించారు. ఏఓ కిషోర్‌బాబు మాట్లాడుతూ వరిని ఆశించే తెగుళ్లు, సస్యరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.

అనుమసముద్రంపేట: చౌటభీమవరం, పందిపాడు గ్రామాల్లో ఏ టీ రజనీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వరిలో ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణలో భాగంలో వేపనూనె, ట్రైకోకార్డులు, లింగాకర్షక బుట్టలు, సుడోమోనాస్ వంటి జీవన ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు.

మినుము పంట పరిశీలన



వరికుంటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో సాగులో ఉన్న మినుము పంటను ఏఓ వీ రవికుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 550 ఎకరాల్లోని మినుము పంట కోత దశలో ఉందన్నారు. గత మూడు రోజుల పాటు కురిసిన వర్షాలకు పంట మొలకెత్తే అవకాశం ఉందన్నారు. మరోమారు వర్షం కురిస్తే పంట పూర్తిగా దెబ్బతింటుందన్నారు. పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఇప్పటికే గొల్లపల్లి, పెద్దిరెడ్డిపల్లి, ఎర్రంరెడ్డిపల్లె, తూర్పురొంపిదొడ్ల గ్రామాల్లో కొంత మేర పంట వర్షాలకు మొలకెత్తిందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఏడీసీకి గాయాలు

మర్రిపాడు: మండలంలోని తిక్కవరం రోడ్డులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉదయగిరి ఆర్టీసీ డిపోలో ఏడీసీగా పనిచేస్తున్న చీరల వెంకటేశ్వర్లు తీవ్ర గాయాలపాలయ్యాడు. వివరాలు..వెంకటేశ్వర్లు డ్యూటీ నిమిత్తం మోటార్‌సైకిల్‌పై వస్తుండగా, మర్రిపాడు నుంచి పల్లవోలుకు వెళ్తున్న పాల ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడగా స్థానికులు మర్రిపాడులోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

30న పంచాయతీ వేలం పాటలు

ఉదయగిరి: ఉదయగిరి పంచాయతీకి సంబంధించిన గదులు, కూరగాయల మార్కెట్‌లోని ఉత్తరం, దక్షిణం వైపున ఉన్న మొదటి ఐదు గదులు, రోజూ వారీ రుసుం వసూలు హక్కుకు సంబంధించిన వేలం పాటలను ఈ నెల 30న నిర్వహించనున్నట్లు ఈఓ కరీముల్లా శుక్రవారం తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

ఉపాధి సిబ్బందితో సమీక్ష

సంగం: మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీఓ షాలెట్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన హౌసింగ్, ఇంకుడుగుంతలు, మినీగోకులాల నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

10 మద్యం బాటిళ్ల స్వాధీనం

కావలి: మండలంలోని ఆనెమడుగులో మద్యం అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారంతో కావలి ఎక్సైజ్ సిబ్బంది శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఉయ్యాల వెంకమ్మ వద్ద 10 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు కావలి ఎక్సైజ్ సీఐ సుంకర శ్రీనివాసులు తెలిపారు.

ప్రజలను నమ్మించి వంచించిన బాబు

-పోరుబాటులో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని, అవసరమైతే తగ్గిస్తామని నమ్మబలికి అధికారం చేపట్టిన ఆరునెలల్లోనే ప్రజలపై భారం మోపి వంచించిన మోసగాడు చంద్రబాబు అని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఉదయగిరిలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టాయి. తొలుత ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. అనంతరం ర్యాలీగా విద్యుత్ కార్యాలయానికి చేరుకుని నిరసన తెలిపి డీఈ కోటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ రైతులను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది అయితే, వారికి మేలు చేసినది వైఎస్సార్ కుటుంబమన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేయగా, అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. తాము సంపద సృష్టించి సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామని చంద్రబాబు ఊదరగొట్టారని, ఇప్పుడు ప్రజలపై భారం మోపడం


ఉదయగిరిలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంపద సృష్టా అని ప్రశ్నించారు. ఆరు నెలల కూటమి పాలనను చూసిన ప్రజలు బాబును నమ్మి మోసపోయామని ఆవేదన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రజలను మోసం చేయడం మానుకుని పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు గణపం బాలకృష్ణారెడ్డి, చెరుకుపల్లి రమణారెడ్డి, మోదీ రామాంజనేయులు, మేదరమెట్ల శివలీల, లెక్కల లక్ష్మీకాంతమ్మ, గాజుల తాజుద్దీన్, చేజర్ల సుబ్బారెడ్డి, చింతంరెడ్డి సుబ్బారెడ్డి, షేక్ అలీఅహ్మద్, పీ మాలకొండారెడ్డి, టీ నారపరెడ్డి, వెంకటరెడ్డి, ఎల్‌సీపీరెడ్డి, కే రవీంద్రరెడ్డి, మద్దూరి బాబు, చిన్నికృష్ణారెడ్డి, పల్లాల కొండారెడ్డి, ఎం విజయకుమార్‌రెడ్డి, మూలే వినయ్‌రెడ్డి, జీ ఓబులరెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, డీ


డీఈకు వినతిపత్రం అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

వాసుదేవరెడ్డి, మర్తుజా, యస్దాని, జీ తిరుపతి, మండ్ల శివ, అల్లూరు రాజు, ఏ నారసింహారెడ్డి, డేగా వంశీ, సలీం, రాజారెడ్డి, జీ శ్రీనివాసరెడ్డి, కే రమణారెడ్డి, అక్కులరెడ్డి జనార్దన్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌క్లినిక్‌ను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్



వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండలం గుండెమడకలలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ను జిల్లా వైద్యారోగ్యశాఖ టాస్క్‌ఫోర్స్ బృందం శుక్రవారం తనిఖీ చేసింది. రికార్డులను తనిఖీ చేసి వైద్యారోగ్య శాఖ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యసిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా అధికారులు కే రమేష్, ఆర్ రమేష్, షైనీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రింటర్ వితరణ

వరికుంటపాడు: మండలంలోని రామపురం గ్రామ సచివాలయానికి గ్రామానికి చెందిన పోకా మాల్యాద్రి జ్ఞాపకార్థంగా సోదరులు మహేశ్వరరావు, మోహన్‌రావు రూ.20 వేల విలువైన ప్రింటర్‌ను వితరణ చేశారు. శనివారం సచివాలయ సిబ్బందికి ప్రింటర్‌ను అందజేశారు. దాతలకు సచివాలయ సిబ్బంది కతజ్ఞతలు తెలిపారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

వరికుంటపాడు: మండలంలోని కాకొల్లువారిపల్లె ప్రాథమిక పాఠశాలలోని పది మంది విద్యార్థులకు సందిరెడ్డి మాలకొండ్రాయుడు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రూ.1,10,000 ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. గండిపాళెం ప్రాజెక్ట్ చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, విశ్రాంత డీఎంహెచ్ఓ కే మాశిలామణి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. మాలకొండ్రాయుడు అకాల మరణాన్ని జీర్ణించుకోలేక మిత్రులు ఆయన పేరుపై ట్రస్టును ఏర్పాటు చేసి ఏటా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మాలకొండ్రాయుడు వర్ధంతిని పురస్కరించుకుని పదిమంది విద్యార్థులకు నగదు సాయం అందజేయడం సంతోషకరమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్య


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

క్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ చైర్మన్ కుంకు నాగేశ్వరరావు, కార్యదర్శి గొడుగులూరి రామకృష్ణ, గండిపాళెం మాజీ ఎంపీటీసీ అడుసుమల్లి వెంకటేశ్వర్లు, నిర్వాహకులు కొండలరావు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండబిట్రగుంటకు బస్సు ప్రారంభం

కావలి: కావలి ఆర్టీసీ బస్టాండ్ నుంచి కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి క్షేత్రానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సును ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నట్లు కావలి డిపో మేనేజర్ శుక్రవారం తెలిపారు.

ఆశీర్వచనం

ఆత్మకూరు: పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చిల్లారు వెంకటేశ్వర్లు కుమారుడు రాకేష్, సంతోష్‌లక్ష్మి, స్పార్క్‌సిటీకి చెందిన నాయకుడు పోలిరెడ్డి చిన్నారెడ్డి కుమార్తె అమృత, ప్రణీత్‌రెడ్డి వివాహాలు ఇటీవల జరిగాయి. ఈ క్రమంలో నూతన దంపతులను మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శుక్రవారం ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి



నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

కావలి: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను కేంద్ర మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని దళిత, బహుజన, మైనార్టీ, వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా వెంటనే ఉపసంహరించుకుని భారత జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.